# నిత్యులైన దేవుని కుమారులు

## Eternal Sons of God

**ఉద్దేశము** : దేవుని కుమారుల జీవితాలు పరలోకంలో ఎలా వుంటాయో ధ్యానించునట్లు క్రైస్తవులకు సహాయం చేయుట.

### ఉపోద్ఘాతము

దేవుని రాజ్యము అను పాఠముల వరుస క్రమములో నిర్మాణపు దుంగలుగ ఉపయోగించిన అతి ముఖ్యమైన లేఖన సత్యములు యీ క్రింద వరుసగా వ్రాయబడినవి. ఈ సంగతులను గూర్చి అవగాహనతో, ఈ పఠనమును చదువువారు ప్రారంభించని యెడల దయచేసి వాటిని మనస్సు నందుంచుకొని పాఠములనుతిరిగి చదువుము. అభినందించు విమర్శకులు దయతో ఈ క్రింది వాటిని విమర్శించండి. ఏలయనగా ఈ క్రిందివి అతి ముఖ్యమైన బైబిలు సత్యములని మనము అంగీకరించని యెడల ఈ పాఠములలో ఏవైనను అంత అర్థవంతముగా నుండవు. ఎందువలననగా, ఈ బోధల సందర్భానుసారముగానే యీ పాఠములన్నియు వ్రాయబడినవి మరియొక విధముగా చెప్పవలెననిన ప్రాముఖ్యమైన విషయముల (ముఖ్య ఉపనయమునకు) బలమైన ఆలోచనలు ముందుగానీయక అల్పమైన సంగతులపై పెద్దపెద్ద విమర్శలు దయచేసి చేయవద్దు.

1. విశ్వాసులైన క్రైస్తవులు స్వతంత్రించుకొనబోవు దేవుని రాజ్యము దేవుడు లోకమును సృష్టింపకపూర్వమే ఉనికి కలిగియున్నది.
2. దేవుని రాజ్యములో కుమారులుగా నుండుటకు మానవులు సృష్టింపబడిరి.
3. మానవుని సృష్టించుటలోని దేవుని ఉద్దేశ్యమునకు అనుగుణముగా మానవులను రూపొందించిన దేవుని విధానము కూడా అనుగుణముగానే వున్నది.
4. మానవులయొక్క ముఖ్యమైన సమస్యయేదనగా మనము మన భౌతిక దేహములో నుండగా మంచిచెడ్డల తెలివిని పొందియుంటిమి.
5. దేవుడు గాని, సాతాను గాని మనలను దేవుడు నిర్మించిన విధానముతోనే మనతో వ్యవహరించిరని బైబిలు చరిత్ర చూపించుచున్నది, మనము కూడా అలాగే చేయుదుము.
6. జీవనియమము అను నియమము ఎప్పుడు వుండినది అనగా జీవము అను దృగ్విషయమును గూర్చిన వివరణే అది. ఆ నియమమును అతిక్రమించునదే పాపము.
7. దేవుని రాజ్యములోని జీవపు నాణ్యత యేసుక్రీస్తును గూర్చిన అధ్యయనము ద్వారా అర్థము చేసికొనబడును.
8. పాపముల కొఱకైన యేసు బలిలోని ముఖ్య ఉద్దేశమేమనగా క్రీస్తునందు పరిశుద్ధతలో పెరుగునట్లు నూతనజన్మద్వారా నీతిఆరోపణను మనకు అను గ్రహిం చుటకు.
9. పరిపక్వతచెందిన మానవుల కొరకైన అందుబాటులో వున్న రెండు స్థితులేవనగా "క్రీస్తునందు," "లోకమునందు" బైబిలులో సంఘము అను మాటను అర్థము చేసుకొనుటకు ఈ రెండు స్థితుల ఉనికి అవశ్యకము.
10. క్రీస్తునందున్న ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు ఆరోగ్యకరమైన మానసికవాతావరణమును పెంపొందించి విశ్వాసులైన క్రైస్తవుల శీలమును శక్తి వంత ముగా ప్రభావితము చేయును.
11. మానవ విశేషకమైన దేవునిరాజ్యమైయున్న సంఘముపై యేసు యిప్పుడు చురుకుగా పరిపాలనను చేయుచున్నాడు సువార్త ప్రకటన, సమాధానపరచుట, మానవులందరిని పరిశు ద్ధపరచుట ఆయన ప్రస్తుత లక్ష్యములై యున్నవి. ఆ మీదట ఆయన మనలను పునరుత్థానములో లేపి తీర్పు తీర్చును.
12. మన క్రియలను ఆధారము చేసికొని తీర్పులో బహుమానములుండును. అవి విశ్వాసులైన క్రైస్తవులు దేవుని రాజ్యమును, నిత్య జీవమును స్వతంత్రించు కొనుటకు అనుమతించును.

మనయొక్క భౌతిక మరణము, పునరుత్థానము మరియు తీర్పు అనునవి చివరి భాగమైన ఈ ఆరవ భాగములోని మొదటి ఏడు పాఠములలో చర్చించబడినవి. మన మిప్పుడు ఎరిగియున్న దేదో దానిని ఆధారముగా చేసికొని పరలోకములోని మన నివాస మును ధ్యానించుట ద్వారా మనము ఈ పాఠము ముగించుకొందము.

### పాఠము

*మీ హృదయమును కలవరపడనియ్యకుడి దేవునియందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును మీకు స్థలముసిద్ధపరచ వెళ్ళుచున్నాను.* *యోహాను 14:1-3*

మనము నిరీక్షించుచున్న రీతిగానే బైబిలులో చివరి అధ్యాయములలో పరలో కములోని మన నివాసమును గూర్చి లేఖనములు వర్ణించుచున్నవి. దయచేసి ప్రకటన 21:9-22:5 వరకు చదువుము. బైబిలు చరిత్రనంతటిని పూర్తిగా మనము చుట్టి వచ్చితిమని కూడా దయచేసి గమనింపుడు. జీవ వృక్షము నుండి మానవుడు వేరు చేయబడినట్లు ఆదికాండము మూడవ అధ్యాయములో చదివితిమని మనము జ్ఞాప కము చేసికొందము. అయితే ప్రకటన గ్రంథము చివరి అధ్యాయములలో పరలోక ములోనున్న అదే వృక్షమునకు విశ్వాసులైన క్రైస్తవులు తిరిగి రప్పింపబడిరని నేర్చు కొందుము.

దేవుడు ఆత్మయైయుండి "మనుష్యుల హస్తకృతములైన ఆలయములలో నివసిం పడు," గాన, ప్రకటన గ్రంథములో పరలోకమును వర్ణించుటకు వాడబడిన పదములు ఆత్మీయ దృక్పథములో అర్థము చేసికొనవలసియున్నదని మన మెరుగుదుము (యోహాను 4:24; అపొ. కార్య. 7:48). "కాబట్టి మనము దేవుని సంతానమై యుండి, మనుష్యుల చమత్కారకల్పనలవలన మల్చబడిన *బంగారము నైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంప కూడదు"* అని పౌలు చెప్పెను (అపొ. కార్య. 17:29). అట్లైన పరలోకమును గూర్చి మనమెట్లు ఆలోచన చేయవలసియున్నది? పరలోకము భౌతికమైనది కానందున దానిని ఆవిధముగా అర్థము చేసికొనుటకు ప్రయ త్నించరాదు. ఒక ప్రదేశము మంచిదిగానే యున్నంత కాలము దానిని ఎట్లు అర్థము చేసి కొనవలెనో అనుసంగతి అత్యల్పము.

ఇతర ముఖ్య విషయములను ఆధారము చేసికొని స్థలములు, వ్యక్తులు అవియున్నరీతిగానే మనకొరకు వుండును. ఉదాహరణకు భారతదేశములోనున్న ప్రజలు కాశ్మీరు దర్శించుటకు యిష్టపడు స్థలమని ఆలోచించుదురు. కారణములను మనము విశ్లేషించిన యెడల దానికి కారణములు ఎక్కువగా భౌతికమైనవే. ఏలయనగా మనము భౌతిక శరీరములోనున్నాము. కాశ్మీరులో కొన్ని రోజులు గడిపిన అనంతరము మనలోని యితర అవసరతలు, కోరికలు అరచుట ఆరంభించును. వాటి సంతృప్తిని మనము కనుగొనని యెడల కాశ్మీరులో నిరుత్సాహముగా నుందుము.

తాను వెళ్ళి ఒక స్థలమును సిద్ధపరతునని యేసు చెప్పెను. మన పునరుత్థాన శరీరములు ఎట్లుండునో మనమెరుగము కాని యేసు ఎరుగును. ఏలయనగా ఆ విషయములో మనము ఆయనవలె నుందుము (1 యోహాను 3:2). కావున మనము మన మహిమ శరీరమును పొందిన తర్వాత మనకొరకు ఆయన సంపూర్ణ స్థలమును సిద్ధపరచెనని మనకు తెలియును. అయినప్పటికి, యిది అత్యంత ముఖ్యమైన విషయము కాదు. చాలా మంది ఎన్నడును కాశ్మీరు వెళ్ళియుండ లేదు. నిజానికి భౌతికముగా దుఃఖకరమైన స్థలములలో అనేకులు నివసించుచున్నారు వారు సంతోష ముగా వున్నారు. ఆ స్థలములో అనేకులు నివసించుచున్నను వారు సంతోషముగ వున్నారు. ఆ స్థలములలోవున్న దానిని బట్టివారి ఆనందము ఆధారపడి యుండలేదు. కాని అక్కడ వారి స్థితి మరియు తమ సహజ కోరికలకైన సంతృప్తి కొరకైన నిరీక్షణలఫలమై యున్నది.

"నేనుండు చోటున మీరును వుండులాగున" అనుచు యేసు మాట్లాడిన విధానమును గమనించుడి. అచట ఏమున్నదో అనుదాని మీద మన ఆనందము ఆధారపడిలేదు. కాని అచట ఎవరున్నారు? లేక ఎవరులేరు అను దాని మీద కూడా ఆధారపడి లేదు. "గొఱ్ఱెపిల్ల *యొక్క జీవ గ్రంథముందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు. గాని నిషిద్ధమైనదేదైనను, అసహ్యామైన దానిని, అబద్ధమైన దానిని జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు"* అని యోహాను చెప్పెను (ప్రకటన. 21:27). నిత్య జీవములోని శ్రేష్ఠమైన జీవముకొరకు చూచుచున్నవారికి ఒక ప్రత్యేక సమాజములోని జీవపునాణ్యత యొక్క ఆహ్వానము బలముగా నుండును. బహుశా దీనికి భిన్నమైనది అనగా ఆత్మీయముగా మరణించినవారు వేరే లోకములో తమ అనుచరులను కనుగొనగోరుదురు. పరలోకములోని జీవపు నాణ్యత కొరకు మనలను మనము సిద్ధపరచుకొనుచుండ వలెనని ఈ క్రింది లేఖనములోపేతురు మనలను హెచ్చరించుచున్నాడు.

> *ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక, ఆకాశములు రగులుకొని లయమైపోవు నట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దా నమునుబట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్తభూమి కొరకును కనిపెట్టుచున్నాము వాటి యందు నీతి నివసించును.* *2 పేతురు 3:11-13*

మనలను సంతోషపరచునట్లు ఒక స్థలము యొక్క విలువను అధికముగా ప్రభావితము చేయు మరియొక విషయమేమనగా దాని నివాసుల మధ్య మన స్థానము మన జాతీయ నాయకుని లేక నాయకురాలి అతిథిగా మన రాజధానిని దర్శించుటకు వారి యొద్ద నుండి ఆహ్వానమును మనలో చాలా మంది చేతనుంచుకొనిన యెడల కేవలము యాత్రికునిగా వెళ్ళుదానికంటే మన పర్యటన ఘనమైనదిగా నుండును. అయినను మన తండ్రిగాని తల్లిగాని జాతీయ నాయకులే అయ్యుంటే మన స్థితిని అది వెయ్యి రెట్లు బలపరచును. పరలోకమందున్న మన తండ్రి తనను చేరునట్లు విశ్వాసులైన క్రైస్తవులకు తన ఆహ్వానమును విస్తరింపచేసెను. "అనేకులైన కుమారు లను మహిమకు" తెచ్చునట్లు యేసు వాగ్దానము చేసియుండెను (హెబ్రీ 2:10).

మన ఆత్మీయ శరీరములు సంతృప్తికరమైన స్థితిలో నుండునట్లు పరలోకములో ఏర్పాటు చేయబడును. మరియొక విధముగా చెప్పవలెననిన, మన ఆత్మీయదేహము ఏ ఏ అవసరతలను కలిగియున్నదో యేసు యోహానుకు చూపించిన పరలోకముచేత అవి సంతృప్తి పరచబడును. అక్కడ వుండు ప్రతీ ఒక్కరూ నీతిమంతులే. నిత్యజీవము అను మన స్వాస్థ్యమును బట్టి ఎల్లవేళల న్యాయమైన దానినే జరిగింప సమర్థులమై యుందుము. బలి మనకు అవసరముండదు ఏలయనగా మనము పాపముచేయము. దేవుని కుమారునిగా మన స్థానముండును. ఆ స్థానము, సాధన అను మన అవసర తను తీర్చును.

మనలను, పరలోక సంబంధమైన వ్యక్తులను ఆవరించియుండు నీతి, సాంఘీక అంగీకారము అను మన అవసరతను తీర్చుకొనుట సులభతరము గావించును. దేవుని రాజ్యమును మనము స్వతంత్రించుకొనియుండినందున దేవుని పరిపాలన క్రిందనే వుండునట్లు మనలను మనము స్వాధీనము చేసుకొన సమర్థులమైయుందుము. కావున శాశ్వతముగా సమస్తమును చక్కగా

జరుగుచుండును. పరలోకమును, పరలోకముగా చేయునది అదే. ఒక నగరములో జీవించుచున్న సమాజములో తమ అవసరతలకు సంతృప్తిని ఎవరు కనుగొందురో, వారికి సుందరమైనపురము, సుందరమైన పురముగానే మిగిలిపోవును. ఒక సుందరప్రదేశముగా పరలోకము వర్ణింపబడినది. అయితే దేవుడు ఆత్మగనుకను, విశ్వాసులైన క్రైస్తవులు పునరుత్థానములో ఆత్మ సంబంధమైన స్థితిలో నుందురు గనుకను, పరలోక పట్టణము బంగారు వీధులు మరియు ముత్యములతో అలంకరింపబడిన గుమ్మములు అను దానికంటే మిగిలిన కారణములను బట్టి మనకు సుందర ప్రదేశముగా ఉండును.

దేవుని రాజ్యము అను అంశములోని ఈ పాఠ్య క్రమమును యీ క్రింది లేఖన ముతో ముగించుట అత్యంత యుక్తముగా అగుపించుచున్నది. ఆత్మీయ శరీరములను కలిగి దేవుని రాజ్యమును, నిత్య జీవమును స్వతంత్రించుకొనిన దేవుని కుమారులను అది వివరముగా వర్ణించుచున్నది. ఈ సందర్భములో పరలోకము మన పెండ్లి కుమార్తెగా చెప్పబడినది. ఒక వధువు తన భర్త యొక్క అవసరతలన్నింటిని సంతృప్తిపరచసమర్థు రాలు. ఏలయనగా అతడామెను తన స్వంతముగా పొందియున్నాడు.

> *అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింప బడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. అప్పుడు -ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడై యుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి భాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. అప్పుడు సింహాస నాసీనుడైయున్న వాడు -ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను మరియు -ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పు చున్నాడు. మరియు ఆయన నాతో ఇట్లనెను -సమాప్తమైనవి నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నవాడను దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును. జయించువాడు వీటిని స్వతంత్రించు కొనును నేనతనికి దేవుడనై యుందును అతడు నాకు కుమారుడై యుండును.* ప్రకటన 21:1-7